A1TV NEWS

నేటి
APTEL 2023/16425
# ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 160 మంగళవారం 09 జనవరి 2024 పేజీలు 4. వేల :4 /

**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

## పేదల పాలిట వరంగా వికసిత భారత్ సంకల్ప యాత్ర:ప్రధాని మోడీ



న్యూఢిల్లీ: పేదలు, రైతులు, మహిళలు, యువజనులు సాధికారత సాధించిన నాడే భారత్ సాధికారతను సాధించినట్లవుతుందని ప్రధాని నరేంద్ర మోడీ అభిప్రాయపడ్డారు.సోమవారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా వికసిత భారత్ సంకల్ప యాత్రనుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ అర్హులైన ప్రభుత్వ పథకాల లబ్ధిరాలందరినీ గుర్తించేలా చూడడమే ఈ యాత్ర ప్రధాన లక్షమని చెప్పారు. వికసి భారత్ సంకల్ప యాత్ర పేదల ఆరోగ్యానికి సంజీవనిగా మారిందని ఆయన తెలిపారు. ఈ యాత్ర ప్రారంభమైనప్పటి నుంచి ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల కోసం కొత్తగా 12 లక్షల ఉజ్వల యోజన లబ్ధిదారులు దరఖాస్తులు అందచేశారని మోడీ పేర్కొన్నారు.మోడీ కీ గ్యారెంటీ వాహనం దేశంలోని మారుమూల ప్రాంతాన్ని చేరుకుంటోందని, దేశంలోని గ్రామగ్రామంలోని ప్రజల ముంగిట వద్దకు అధికారులు, రాజకీయ నాయకులు వస్తారని ఎవరు ఊహించగలరని ప్రధాని ప్రశ్నించారు. దేశంలోనే కాక ప్రపంచంలోనే మోడీ గ్యారెంటీలపై చర్చ జరుగుతోందని ప్రధాని అన్నారు. ముంబైలాంటి మెట్రో నగరమైనా మిజోరంలోని చిన్న పల్లె అయినా దేశంలోని ప్రతి మారుమూలలకు మోడీ కీ గ్యారెంటీ చేరుకుంటోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా లబ్ధిదారులతో కూడా మోడీ ముచ్చటించారు. గత ఏడాది నవంబర్ 15న వికసిత్ బారత్ సంకల్ప యాత్ర ప్రారంభమైనప్పటి నుంచి తరచు లబ్ధిదారులతో ప్రధాని మోడీ మాట కలుపుతూ వారి నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నారు.

## లోక్ సభ ఎన్నికల్లో త్రిముఖ పోరు ఉంటుంది

### -: కేటీఆర్



లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో త్రిముఖ పోరు ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గట్టిగా పోరాడితేనే విజయం సాధించగలమని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది ఆరు గ్యారెంటీలు కాదని... 420 హామీలని ఎద్దేవా చేశారు. హామీలను నెరవేర్చలేక... అప్పులు, శ్వేతపత్రాలు అంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఇప్పటికే గృహలక్ష్మి పథకాన్ని రద్దు చేసిందని చెప్పారు. ఎన్నికల్లో గెలిచేందుకు అడ్డగోలు హామీలు ఇచ్చారని దుయ్యబట్టారు. నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గంపై ఈరోజు బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు

## అంగన్వాడీల సేవలు నిత్యావసర సేవలే అయితే వారి డిమాండ్లను తీర్చాల్సిందే:

### - లక్ష్మీనారాయణ



గతంలో సీబీఐ జేడీగా వ్యవహరించిన వీవీ లక్ష్మీనారాయణ స్వచ్ఛంద పదవీ విరమణ తర్వాత రాజకీయాల్లోకి రావడం తెలిసిందే. తొలుత జనసేనలో చేరి, ఆపై బయటకు వచ్చి ఇటీవలే జై భారత్ నేషనల్ పార్టీ పేరిట సొంత పార్టీ పెట్టుకున్నారు. ఎన్నికల్లో ఆయన మరోసారి విశాఖ లోక్ సభ స్థానం నుంచి బరిలో దిగే అవకాశాలున్నాయి. లక్ష్మీనారాయణ గత కొంతకాలంగా విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంలో గళం వినిపిస్తున్నారు. తాజాగా, ఏపీలో సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు మద్దతు పలికారు. అంగన్వాడీలపై ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడాన్ని ఖండించారు. అంగన్వాడీల సేవలు నిత్యావసర సేవలే అయితే... ప్రభుత్వం వారిపై నిత్యావసర సేవల నిర్వహణ చట్టం (ఎస్మా) ప్రయోగించడానికి బదులు వారి నిత్యావసర డిమాండ్లను తప్పనిసరిగా నెరవేర్చాలని లక్ష్మీనారాయణ సీఎం జగన్ ను డిమాండ్ చేశారు.

## రాష్ట్రాన్ని కించపరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు: మమత



కోల్‌కతా: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులపై దాడిని సాకుగా చూపించి, శాంతిభద్రతలను ప్రశ్నిస్తూ కొందరు రాష్ట్రాన్ని కించపరిచే ప్రయత్నం చేస్తున్నారని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మండిపడ్డారు.ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. దేశంలోనే కోల్‌కతా అత్యంత సురక్షితమైన నగరమని, నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) రికార్డులే ఈ అంశాన్ని నిరూపిస్తున్నాయన్నారు. కోల్‌కతాలో నిర్వహించిన ' స్టూడెంట్స్ వీక్' కార్యక్రమంలో మాట్లాడుతూ.. '' నాపై విమర్శలు చేసినా బాధపడను. కానీ, రాష్ట్రాన్ని ఎవరైనా కించపరిస్తే కచ్చితంగా ప్రతిఘటిస్తాను" అని పేర్కొన్నారు.పశ్చిమబెంగాల్‌లో శుక్రవారం సోదాలు నిర్వహించేందుకు వెళ్లిన ఈడీ అధికారులపై అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన షేక్ షాజహాన్ అనుచరులు దాడికి పాల్పడటం సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. మారణాయుధాలతో భయభ్రాంతులకు గురిచేయడంతో పాటు వారి వాహనాలను ధ్వంసం చేశారు. దీంతో కొందరు ప్రాణభయంతో పారిపోగా.. ముగ్గురు అధికారులు తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలయ్యారు. ఈ చర్యను గవర్నర్ సి.వి.ఆనంద బోస్ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్షపార్టీలు విమర్శలు గుప్పించాయి.

## టీఎస్పీఎస్సీ కేసులో కొన్ని లింకులు మిస్సయ్యాయి: సిట్

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ)లో అక్రమాలపై సిట్ దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ కేసుపై సిట్ అడిషనల్ కమిషనర్ రంగనాథ్ మాట్లాడారు. టీఎస్పీఎస్సీ కేసులో కొన్ని లింకులు మిస్సయ్యాయని తెలిపారు. ఈ వ్యవహారంలో ఎవరు ఏం చేశారు? ఎవరి పాత్ర ఎంత వరకు ఉంది? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉందని అన్నారు. ప్రస్తుతం తమ దర్యాప్తు ఈ అంశాల చుట్టూ తిరుగుతోందని పేర్కొన్నారు. త్వరలోనే మరిన్ని వివరాలతో మీడియా ముందుకు వస్తామని అడిషనల్ కమిషనర్ తెలిపారు. టీఎస్పీఎస్సీ కేసులో ఇప్పటివరకు 109 మందిని అరెస్ట్ చేశామని, ఈ కేసులో లోతైన దర్యాప్తు జరుగుతోందని, ఇంకా మరికొందరిని అరెస్ట్ చేసే అవకాశాలున్నాయని స్పష్టం చేశారు.




# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల భూసేకరణ ప్రక్రియ వేగవంతం.



**-రెండు, మూడు రోజుల్లో బడ్జెట్ విడుదలకు చర్యలు. -భూసేకరణ చేసేటప్పుడు జర్నలిస్టుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని సూచన.**

**-త్వరితగతిన జర్నలిస్టులకు అనువైన ఇళ్లస్థలాలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు.**

**-ఇళ్ల స్థలాల భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసేలా కలెక్టర్లకు ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీ. రేవు ముత్యాలరాజు ఆదేశాలు జారీ.**

**-సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీ. తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి.**

ప్రగతి విజయవాడ జనవరి 8:
జర్నలిస్టుల ఇళ్ల స్థలాల భూసేకరణకు అవసరమైన బడ్జెట్ రెండు, మూడు రోజుల్లో విడుదల చేయనున్నట్లు సీసీఎల్ఏ అధికారులు వెల్లడించారని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీ. తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం సీఎం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్లతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ఇళ్ల స్థలాలకు సంబంధించిన భూసేకరణ చేసేటప్పుడు జర్నలిస్టుల అభిప్రాయాలను తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాలని సూచించినట్లు వివరించారు. జర్నలిస్టులకు అనువైన ఇళ్లస్థలాలను అందించేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు. జర్నలిస్టుల ఇళ్లస్థలాల భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీ. రేవు ముత్యాలరాజు ఆదేశాలు జారీ చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి వివరిస్తూ,రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులకు కేటాయించే ఇళ్లస్థలాల కోసం 23 నవంబర్, 2023న ప్రారంభమైన ఆన్ లైన్ పోర్టల్ ద్వారా రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ అక్రిడిటేషన్ కార్డు కలిగిన అర్హులైన జర్నలిస్టులకు హౌసింగ్ స్కీమ్ క్రింద ఇంటి స్థలాలను అందించేందుకు ఇప్పటికే ప్రభుత్వం జీవో నంబర్ 535 జారీ చేసిందని గుర్తుచేశారు. ఈ క్రమంలో గడువు తేదీ 6 జనవరి, 2024 నాటికి జర్నలిస్టుల నుండి 10,017 దరఖాస్తులు అందాయని తెలిపారు.జీవోలోని నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కార్డు పొందిన జర్నలిస్టుల వివరాలను, జర్నలిస్ట్ గా వారి వృత్తి అనుభవాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు పరిశీలించిన అనంతరం ప్రాథమికంగా ధృవీకరించి 7,651 మంది అర్హులైన జర్నలిస్టుల జాబితాను తదుపరి వెరిఫికేషన్ కోసం 26 జిల్లాల కలెక్టర్లకు పంపించడం జరిగిందన్నారు. అసంపూర్తిగా ఉన్న 766 మంది జర్నలిస్టుల దరఖాస్తులను సరిదిద్దుకునేందుకు వారికి మరో అవకాశం కల్పించామని కమిషనర్ తెలిపారు.
ఈ విషయమై ఇప్పటికే సంబంధిత జర్నలిస్టులకు సందేశాలు పంపడం జరిగిందని వెల్లడించారు.
వివరాలు సరిచేసుకున్న అనంతరం సదరు జర్నలిస్టుల దరఖాస్తులను వెరిఫై చేసి కలెక్టర్లకు పంపిస్తామని పేర్కొన్నారు. గడువు తేదీ ముగుస్తున్న నేపథ్యంలో జనవరి 5 ,6 తేదీల్లోనే దాదాపు 1,626 మంది జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోగా,1600 మంది జర్నలిస్టుల దరఖాస్తులు మాత్రమే ప్రాథమిక ధృవీకరణ కోసం పెండింగ్ లో ఉన్నాయని, వాటి వెరిఫికేషన్ ప్రక్రియను రేపటిలోగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ సంతృప్తస్థాయిలో ఇళ్ల స్థలం కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# పించన్ 3000 పెంచడంతో అవ్వాతాతల కళ్లల్లో వెల్లివిరిసిన ఆనందం.

## -ఈ నెలలో కొత్తగా మంజూరైన లబ్దిదారులకు పెన్షన్ పత్రాల అందజేసిన ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 08:
కొత్త సంవత్సరం నంద్యాల నియోజకవర్గం లో పింఛన్ల పంపిణీ పండుగలా మొదలైంది. తాజాగా పెంచిన మొత్తంతో కలిపి రూ.మూడు వేల చొప్పున ఈనెల పింఛను డబ్బులు అందుకున్న అవ్వాతాతల కళ్లలో ఆనందం వెల్లివిరిసింది. ఇప్పటివరకూ ప్రతినెలా ఇచ్చే రూ.2,750 పెన్షన్ మొత్తాన్ని ఈ జనవరి ఒకటి నుంచి రూ.మూడు వేలకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో.. పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఈరోజు ఎంపీడీవో కార్యాలయం నందు నంద్యాల మండలం లోవున్న లబ్ధిదారులకు పింఛన్ల కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.అందులో భాగంగా 7118 మంది లబ్ధిదారులకు నేడు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేసి ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. వలంటీర్లు కూడా ఇళ్ల వద్దకే వెళ్లి పింఛను డబ్బులు అందజేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ పింఛన్ల పంపిణీలో విప్లవాత్మక మార్పులు.. నిజానికి.. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అర్హత ఉన్నా పింఛన్ల మంజూరుకు అప్పటి జన్మభూమి కమిటీ సభ్యులు ఇబ్బందులు పెట్టడాన్ని స్వయంగా తెలుసుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన వెంటనే అవ్వాతాతల పట్ల మానవత్వాన్ని కనబరుస్తూ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలోనే విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాటను పూర్తిగా నిలబెట్టుకుంటూ పెన్షన్ మొత్తాన్ని ఏటేటా పెంచుకుంటూ ఈ జనవరి నుంచి రూ.మూడువేల చొప్పున ఇచ్చేందుకు నిర్ణయించారు. అలాగే తెలుగుదేశం నాయకులు అభివృద్ధి జరగలేదంటూ తప్పుడు ప్రచారాలు చేయడం తగదని వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలలో సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు ఆరోగ్య కేంద్రాలు సిసి రోడ్లు డ్రైన్స్ నాడు నేడు కింద ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వ పాఠశాలలకు దీటుగా రూపొందించామని తెలుగుదేశం నాయకుల వలె జన్మభూమి కమిటీల ద్వారా వారి కార్యకర్తలకు మాత్రమే అభివృద్ధి సంక్షేమ పథకాలు అందజేశారని మన ప్రభుత్వంలో మాత్రం రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ అభివృద్ధి పథకాలు అందిస్తున్నామన్నారు కరోనా సమయంలో ఒక్క తెలుగుదేశం నాయకుడు కూడా ప్రజలకు మంచి



చేయాలన్న ఆలోచన కూడా రాలేదని ఇప్పుడు మాత్రం ఎలక్షన్ రావడంతో ఓట్ల కోసం తప్పుడు మాటలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వారిని నమ్మాల్సిన అవసరం లేదన్నారు.

సీఎం జగనన్న తానిచ్చిన మాటను అమలుచేసి చూపించడంతో నేడు నంద్యాల మండలం లో కొత్తగా 173 పింఛన్లు మొత్తం 7118 మందికి పింఛన్ పత్రలను అందజేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, నంద్యాల మండల అధ్యక్షుడు శెట్టి ప్రభాకర్ ఎంపీడీవో సుగుణశ్రీ,మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ విజయశేఖర్ రెడ్డి,మరియు గ్రామ సర్పంచ్ లు ఎంపీటీసీ లు గ్రామ వైసీపీ నాయకులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి.


## -సిపిఐ (యంయల్) ఆర్ ఐ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గాలి రవిరాజ్

ఆంధ్ర ప్రగతి మార్కాపురం జనవరి 8:
ప్రజా ప్రతినిధులారా ఇప్పటికైనా మున్సిపల్ కార్మికుల సమస్యలపై స్పందించాలని అధికారులు బెదిరింపులు మానుకోవాలని వెంటనే మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఐ (యంయల్) ఆర్ ఐ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గాలి రవిరాజ్ కోరారు. మార్కాపురం పట్టణంలోని మున్సిపల్ కార్మికుల సమ్మె కు సిపిఐ (యంయల్) ఆర్ ఐ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గాలి రవిరాజ్ సంపూర్ణ మద్దతు తెలియజేశారు.ఈ సందర్భంగా గాలి రవిరాజ్ మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ మున్సిపల్, కార్పొరేషన్, నగర పంచాయతీలలో పనిచేస్తున్నటువంటి ఔట్సోర్సింగ్ మరియు పర్మనెంట్ పారిశుధ్య, ఇంజనీరింగ్ విభాగంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికుల, స్కూల్స్ స్వీపర్లు, డ్రైవర్లు, టాయిలెట్ వర్కర్స్, పార్క్ వర్కర్ల సమస్యల పరిష్కరించాలని పారిశ్రామిక వివాదాల చట్టం 1947 సెక్షన్ 22 సబ్ సెక్షన్ 2 ప్రకారం సక్రమింపబడిన హక్కు మేరకు ఔట్సోర్సింగ్ లో పనిచేయుచున్న పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగఉద్యోగ, కార్మికులను, డ్రైవర్లను, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులను, పార్కు వర్కర్లల, టాయిలెట్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగ,కార్మికులను పర్మినెంట్ చేయాలని ఇప్పుడు వున్న ధరల అనుగుణంగా కనీస వేతనాలు 26 వేల రూపాయలు మంజూరు చేయాలని, పర్మినెంట్ పాశుద్ధ్య మరియు ఇంజనీరింగ్ కార్మికుల జిపిఎఫ్ ఖాతాలు సాంకేతిక సమస్యలు అంటూ ప్రభుత్వం వాయిదా వేయకుండా సత్వారమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు పర్మినెంట్ కార్మికులకు చెందిన 2021 నుంచి పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవ్ లో ఎన్కాష్మెంట్ కార్మికుల ఖాతాలో తక్షణమే జమ చేయాలని, జీవో నెంబర్ 30 సవరించి నాటి కార్మిక శాఖ ఇచ్చిన నివేదిక ఆధారంగా స్కిల్, సెమిస్కిల్డ్, హై స్కిల్డ్ వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, టైమ్ స్కేల్ ఉద్యోగుల కార్మికులను పర్మినెంట్ చేయాలని, 11వ పిఆర్సి ప్రకారం 20వేల రూపాయలు వేతనం మరియు కరువు భత్యం ఇవ్వాలని, వాటి బకాయిలు తక్షణమే మంజూరు చేయాలని, కోవిడ్ 19 విపత్తులో పారిశుధ్య పనులకు తీసుకున్నటువంటి కార్మికులను యధావిధిగా కొనసాగించాలని, సాంఘిక భద్రత కల్పించాలని, ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేస్తున్న వారికి స్కూలు స్వీపర్లు, టాయిలెట్ వర్కర్లకు, పార్క్ వర్కర్లకు హెల్త్ అలవెన్స్ లుమంజూరు చేయాలని, కరోనా విపత్తుల మరణించిన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 50 లక్షలు తక్షణమే చెల్లించాలని, క్లబ్ డ్రైవర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు మంజూరు చేసి,సాంఘిక భద్రత కల్పించాలని, వీరిని ఆప్కాస్ చేర్చాలని, పిఎఫ్ లలో కొన్ని నెలకొన్న సమస్యలు



స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండే పరిష్కరించాలని, ఇంజనీరింగ్ విభాగంలో మరియు నాన్ పిహెచ్ వర్కర్లకు సంక్షేమ పథకాలు యధావిధిగా వర్తింప చేయాలని, మస్తార్ల కార్యాలయంలో వద్ద కనీస వసతులు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, పర్మినెంట్ కార్మికుల హెల్త్ కార్డులు మంజూరు చేసి చెల్లుబాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, రిటైర్డ్ అయినా మరణించిన వంటి కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు గతం వలె పనులు కల్పించాలని, పండగ జాతీయ సెలవులు అమలు చేయాలని, మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ కాలనీలు ఏర్పాటు చేయాలని, 62 సంవత్సరాలు నిండిన రిటైర్మెంట్ అయిన ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు గ్రాడ్యుటీ చెల్లించాలని, మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించాలని , మున్సిపల్ అధికారులు కార్మికుల పట్ల బెదిరింపులు మానుకోవాలని అన్నారు

# ఎన్నికల కోడ్ రాకముందే ఎర్ర మట్టి తరలింపు చేద్దాం.



ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 8:
ఎన్నికల కోడ్ రాకముందే కావాల్సినంత ఎర్రమట్టి ఇటుకల తయారీ కోసం తరలింపు చేద్దామని శ్రీకారం చుట్టినట్లు విశ్వాసనీయ సమాచారం. మహానంది మండలంలోని గాజులపల్లె సమీపంలో ఉన్న అంకిరెడ్డి చెరువు నుండి అక్రమ రవాణాకు తెర తీసినట్లు తెలిసింది. రాబోయే ఎన్నికల సందర్భంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తే తరలించడానికి వీలు ఉండదని భావించి ముందుగానే ఒక ప్రణాళిక ప్రకారం ఓ మాజీ సర్పంచ్ తో పాటు మరో కీలక వ్యక్తి ఎర్రమట్టి అక్రమ రవాణాకు చేతులు కలిపి ఒక ప్రణాళిక ప్రకారం సిద్ధం చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రి సమయాల్లో అక్రమ రవాణాకు ఎలాంటి అనుమతులు లేకుండా ఒకటి రెండు రోజుల నుంచి చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. రోజు మార్చి రోజు రాత్రి సమయాల్లో అధికారుల కళ్ళు కప్పి ఎర్ర మట్టి అక్రమ రవాణా తో తమ జేబులు నింపుకొనుచున్నట్లు విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికే అనుమతులు లేకుండా కొన్ని క్యూబిక్ మీటర్లు ఎర్రమట్టి అక్రమ రవాణా జరిగినట్లు విమర్శలు వెలువెత్తుతున్నాయి. నిఘా అధికారులు కూడా దీనిపై దృష్టి సారించినట్లు తెలుస్తుంది.

# మహానందిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం.



ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 08:
మహానంది క్షేత్రం నందు సుమారు రూ. 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టుల 5 రకముల అభివృద్ధి పనులకు సోమవారం శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, ట్రస్ట్ బోర్డు చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, తదితరులు భూమిపూజా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జనార్దన్ శెట్టి, జెడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి, ఆలయ ఏఈఓ మధు, ఆలయ వేద పండితులు రవిశంకర అవధాని, నాగేశ్వర శర్మ, ఆలయ సిబ్బంది, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాన వితరణకు 20 వేలు ఆర్థిక సహాయం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 8:
నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయం ఆర్య వైశ్య యువనాయకులు గోళ్ల రాజేష్ అందించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో పెసల శ్రీకాంత్ అధ్వర్యంలో రోగుల బంధువులకు ప్రజల సహకారంతో కొన్ని రోజులుగా అన్నదానం చేస్తున్నారు.అన్ని దానాలో అన్నదానం గొప్పదని భావించి తన వంతు సహాయంగా 20 వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో వచ్చే రోగుల బందువులు అన్నానికి ఇబ్బందులు పడకుండా పెసల శ్రీకాంత చేస్తున్న సేవ మరువలేనిది అన్నారు.అన్ని దానాల్లో కంటే అన్నదానం గొప్పదని భావించి సహాయం చేశానని అన్నారు.నిన్న వికలాంగులకు చేతి కర్రలు సహాయం చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.మరిన్ని సేవలు చేసేందుకు సిద్దంగా ఉన్నానని,అందరి ఆశీర్వాదాలు కావాలని కోరారు.

# ప్రపంచంలో భారతదేశానికి మోడీ గుర్తింపు తెచ్చారు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 8:
ప్రపంచంలో భారతదేశానికి ప్రధాని మోడీ గుర్తింపు తెచ్చారని బీజేపీ లో చేరిన వక్తలు పేర్కొన్నారు.నంద్యాల పట్టణం లోని బీజేపీ కార్యాలయంలో అధ్యక్షుడు కశెట్టి చంద్రశేఖర్ అధ్వర్యంలో నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు సమక్షంలో ఎలిశెట్టి హేమంత్,శ్రీను,వంశీ,హుస్సేన్,రహిం,రవి,వీర శేఖర్ తదితరులు పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ హయాంలో ప్రపంచదేశాల్లో భారతదేశానికి మంచి పేరు తేసుకొచ్చారని అన్నారు.దేశం తలెత్తుకునే విధంగా చేశారని అన్నారు.అన్ని సామాజిక వర్గాలకు చేస్తున్న మంచి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరమని అన్నారు.అభిరుచి మదు,చంద్రశేఖర్ సుచనలమెరకు ఎన్నికల్లో వార్డుల్లో బీజేపీ పథకాలు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# పొట్టకూటి కోసం వెళ్లి అనంత లోకాలకు.

## - పాముకాటుకు గురై మరణించిన వృద్ధురాలు.
## -ఏడు రోజులు ఎక్కువగా ఉండడంతో వైయస్సార్ బీమా వర్తించని వైనం.



ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు జనవరి 8:
బండి ఆత్మకూరు మండలంలో రెండవ పంటకు సాగునీరు లేకపోవడంతో పనులు లేక మండలంలోని ప్రతి గ్రామం నుండి దాదాపు 200 మంది కూలీలు పొట్టకూటి కోసం ఇతర మండలాలకు సుదూర ప్రాంతాలకు కూలీ పనుల కోసం వలస వెళ్తున్నారు. ఈ మేరకు రామాపురం రామాపురం గ్రామానికి చెందిన బోయ రామక్క అనే వృద్ధురాలు ఆదివారం కూలి పని కోసం వెళ్లి పాముకాటుకు గురై మరణించింది. వైయస్సార్ భరోసా కింద ప్రమాదవశాత్తు 70 సంవత్సరాల లోపు ఉన్నవారు చనిపోతే బీమా వర్తిస్తుంది. దురదృష్టకరం ఈ వృద్ధురాలు వయస్సు 70 సంవత్సరాల ఏడు రోజులు ఉండడంతో బీమా వర్తించకపోవడం బాధాకరం.ఇప్పటికైనా బండి ఆత్మకూరు మండలంలో ఉపాధి పనులు కల్పించి కూలీలు వలసలు వెళ్లకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల నందు సింథటిక్ గ్రౌండ్ గేమ్స్ గెలాక్సీ ప్రారంభోత్సవం.








ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 8:
శ్రీ శాంతినికేతన్ సీబీఎస్ఈ విద్యా సంస్థలకు చెందిన సింథటిక్ టర్ఫ్ గ్రౌండ్ గేమ్స్ గెలాక్సీ ప్రారంభోత్సవ%శీ%. కార్యక్రమం క్రాంతి నగర్, నంద్యాల యందు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా పోలీసు సూపరిండెంట్ కే. రఘువీర్ రెడ్డి, అలాగే జిల్లా అదనపు పోలీసు సూపరిండెంట్ జి. వెంకటరాముడు, మరియు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి జాతీయ జెండాను ఎగుర వేయగా, అదనపు ఎస్పీ వెంకటరాముడు స్పోర్ట్స్ జెండాను, శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ సుధాకర్ పాఠశాల జెండాను ఆవిష్కరించి,జ్యోతి ప్రజ్వలన కావించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇంత చక్కటి క్రీడా ప్రాంగణాన్ని విద్యార్థుల కోసం ఏర్పాటు చేసినందుకు పాఠశాల యాజమాన్యాన్ని అభినందిస్తున్నానన్నారు. విద్యార్థులంతా ఈ మైదానాన్ని చక్కగా వినియోగించుకొని విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ జి. వెంకటరాముడు మాట్లాడుతూ చాలా పాఠశాలల్లో క్రీడా మైదానాలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతుండగా శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల యాజమాన్యం ఇంత చక్కటి ప్రాంగణాన్ని విద్యార్థుల కోసం ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీయమన్నారు. ప్రతి విద్యార్థి ఒక క్రీడాకారుడు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ సుధాకర్ మాట్లాడుతూ... విద్యార్థులకు విద్యతోపాటు ఫిజికల్ ఫిట్నెస్ ఇవ్వాలని ప్రధాన ఉద్దేశంతోనే ఈ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్రాంగణంలో విభిన్న క్రీడలు ఒకే సమయంలో ఆడవచ్చు అన్నారు. పాఠశాల సమయంలోనే కాకుండా రాత్రిలలోనైనా,ఎటువంటి వాతావరణ పరిస్థితులలోనైనా విద్యార్థులు అన్ని క్రీడలు ఈ గ్రౌండ్ నందు ఆడుకోవచ్చు అన్నారు.విద్యార్థులందరినీ మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనే సదాశయం తోనే ఈ గ్రౌండ్ ఏర్పాటు చేశామన్నారు.చివరలో జిల్లా అదనపు ఎస్పీ జి. వెంకటరాముడు మరియు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధా కర్ విద్యార్థులతో కలిసి ఆడిన క్రీడలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



-రోడ్డు పైనే టిఫిన్ సెంటర్ బండ్లు.
-అక్కడ అధికారులకు అన్ని ఉచితం అట.

## ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో

# ఫుట్ పాత్ ఆక్రమించి వ్యాపారాలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 8:
నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటేనే భయం వేస్తుంది.ఫుట్ పాత్ లను ఆక్రమించుకొని వ్యాపారాలు, నడి రోడ్డుపై టిఫిన్ సెంటర్ల బండ్లు వుండడంతో వాహనాలు,ప్రజలు వుండడంతో ఆసుపత్రికి వెళ్లాలంటేనే భయం గా వుంటుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.గేటు ముందు ఆటోలు అడ్డంగా పెడుతూ పక్కకు జరుగు అన్నవారి పై దాడులు,తిట్ల వర్షం కురిపిస్తున్నారు.ప్రమాదంలో ఎవరైనా చనిపోతే మాత్రం కొద్ది రోజులు పోలీసులు హడావిడి చేస్తారు.ఆ ప్రాంతంలో ఏమి లేకుండా చర్యలు చేపడతారు. ప్రవేటు అంబులెన్సు లు యదావిధిగా ఫుట్ పాత్ ను ఆక్రమించుకున్నారు.ఆసుపత్రి ముందర అటు,ఇటు వ్యాపారాలు ఒకవైపు,చెత్తా,చెదారం తో వాసను వస్తున్నా అధికారుల్లో చలనం లేదు.ఇటీవల ఆసుపత్రి ముందు ట్రాఫిక్ సుడుగుండం లో ఒక సాఫ్ట్వేర్ యువకుడు మృతి చెందిన విషయం తెలిసిందే.ట్రాఫిక్ పోలీసులు స్పందించి ఆసుపత్రి వద్ద ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తారని ఆశిద్దాం.



# జైహో బీసీ ప్రచార రథాలు ప్రారంభించిన టీడీపీ నాయకులు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 08:
నంద్యాల జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో జైహో బీసీ కార్యక్రమం ప్రచార నిమ్మితం ఏర్పాటు వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి ఫిరోజ్ నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్మండ్ర శివనంద రెడ్డి మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మాజీ శాసన సభ సభ్యుడు ప్రభాకర్ చౌదరి మాజీ విత్తనాభివృద్ధి శాఖ మాజీ చైర్మన్ ఏవి సుబ్బరెడ్డి.
ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఫరూక్ మాట్లాడుతూ గడిచిన నాలుగ్నరేళ్ళలో వందల బీసీ కుటుంబాలను సర్వనాశనం చేసి ఆర్థికంగా బలహీనపరిచి భౌతిక దాడులు చేసి చివరికి వారి ప్రాణాలను సైతం తీసివేసిన ఘనత జగన్ కు దక్కుతుందని, బీసీలకు సంక్షేమం అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుదని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బీసీల రక్షణ చట్టం తీసుకొస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యాదవ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వై.నాగేశ్వరరావు,రాష్ట్ర కార్యదర్శి ఏవి ఆర్. ప్రసాద్. బీసీ నాయకులు తులసి రెడ్డి,జిల్లెల శ్రీరాములు. బోయ రామకృష్ణ.సురేష్. జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాలాజీ కళ్యాణ మండపం నందు సంక్రాంతి సంబరాలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 8:
శ్రీమతి కసెట్టి సుబ్బమ్మ బాలాజీ మర్చంట్స్ కమిటీ కళ్యాణం మండపం నందు సంక్రాంతి సంబరాలు సందర్భంగా సోమవారం ముగ్గుల పోటీలను చందనా బ్రదర్స్ వారి సహకారంతో నిర్వహించడం జరిగినది. పోటీలో 50 మంది మహిళలు పాల్గొనడం జరిగింది. వారిలో ప్రథమ ద్వితీయ తృతీయ మూడు ప్రోత్సాహ బొమ్మతులను ఇవ్వడం జరిగింది. పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా ప్రోత్సహ బహుమతులను నంద్యాల డిస్టిబూటర్స్ అసోసియేషన్ డిస్ట్రిబ్యూటర్ల సహకారంతో కళ్యాణమండపం కమిటీ సహకారంతో ఇవ్వడం జరిగింది, మొదటి బహుమతి రెండవ బహుమతి సరిత,3 వ బహుమతి నాలుగవ విజయలక్ష్మి, ఐదవ బహుమతి ఉషారాణి, ఆరవ బహుమతి వెంకట లక్ష్మి ఈ కార్యక్రమం నందు 12వ వార్డు కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణీతలుగా ప్రముఖ చిత్ర కళాకారులు చిత్తలూరు రాంప్రసాద్ అలాగే రంగనాథ న్యాయ నిర్ణయతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి కమిటీ అధ్యక్షులు కశెట్టి కృష్ణమూర్తి ఉపాధ్యక్షులు, దేసు చరణ్ దాస్ ఉపాధ్యక్షులు కసెట్టి చంద్రశేఖర్, కార్యదర్శి నారాయణ శ్రీనివాస కుమార్ కమిటీ సభ్యులు మిరియాల చంద్రమౌళి లగిశెట్టి నవీన్ మలిపెద్ది శ్రీకాంత్ కూరాకు కృష్ణమూర్తి మహిళా మండలి సభ్యులు లగిసెట్టి భారతి చాటకొండ గీత కూరాకు వాసవి మారం మల్లికా రెంటాల శ్రీరంగా తదితరులు పాల్గొనడం జరిగినది.



## జిల్లాఆసుపత్రిలో జరుగుతున్న ఆధిపత్య పోరును ఆపి

# ప్రజల ఆరోగ్యాల పై దృష్టి పెట్టండి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 8:
నంద్యాల జిల్లా నూతనంగా ఏర్పడిన తర్వాత జిల్లా ఆసుపత్రిని సర్వజన ఆసుపత్రిగా మార్చి న అధికారులు ప్రజల ఆరోగ్యలపై దృష్టి సారించకాపోగా ఆధిపత్య పోరును అపి ఆసుపత్రిలో సిబ్బంది కొరతను పట్టించుకోకపోవడం విచారకరమని ముగ్గురు అధికారుల ఆధిపత్యానులను సర్వజన ఆస్పత్రిలో నెలకొన్న సిబ్బందిపై దృష్టి సారించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.నంద్యాల జిల్లా ఆరున్నర నియోజకవర్గాలు 29 మండలాలతో పాటు ఇతర ప్రాంతాల నుండి జిల్లా సర్వజన ప్రభుత్వ ఆసుపత్రికి తమ ఆరోగ్య సమస్యల కోసం వస్తుంటారని కానీ ప్రజలకు కావాల్సిన వైద్యం అందించకపోగా ఆసుపత్రిలో ఆధిపత్యం కోసం ముగ్గురు అధికారులు తమ విధులను సక్రమంగా పనిచేయకుండ ఆదిత్య పోరు కోసం ఆరాటపడడం విచారకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము వైద్యం కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న సామాన్య మానవుడికి ఆ వైద్యం అందకపోవడము బాధాకరమని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక వసతులు కల్పించామని గొప్పలు చెప్పుకుంటున్న అధికార పార్టీ నాయకులు ఆసుపత్రిలో కనీసం మౌలిక వసతులు ఉన్నాయా లేదా ఆలోచించి పనిచేసే విధంగా సరి చూడాలని హితువు పలికారు. ఇప్పటికైనా ప్రభుత్వ వైద్య అధికారులు ఆసుపత్రిలో జరుగుతున్న పరిణామాలు గమనించి వాటిని పరిష్కరించి ఆసుపత్రిలో నెలకొన్న సిబ్బంది కొరతను పూర్తి చేయాలని లేనిపక్షంలో సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఆసుపత్రికి ఎదురుగా పెద్ద ఎత్తున ఆందోళన చేసేందుకు సంసిద్ధంగా ఉన్నామని పై నాయకులు హెచ్చరించారు.

# మున్సిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా ఆరవ రోజు పట్టణంలో భిక్షాటన.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 8:
నంద్యాలలో మున్సిపల్ పారిశుద్ధ కాంట్రాక్ట్ కార్మికులు ఆరవ రోజు సమ్మె లో భాగంగా పట్టణంలో భిక్షాటన నిర్వహించడం జరిగిందని ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనువాసులు అధ్యక్షులు భూమిని శ్రీనివాసులు మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రంజిత్ ప్రతాప్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులతో పని చేయించుకోవడం తెలుసు గాని పనికి తగ్గ వేతనం ఇచ్చే దానిలో నిర్లక్ష్యం వహిస్తుంది ఇప్పటికే కార్మికులు అనేక కష్టనష్టాల తో జీవితం గడుపుతున్నారు జగనన్న ఇప్పటికైనా మా సమస్యలు తీర్చాలని అడుగుతున్నారు. నంద్యాలలో గత ఆరు రోజుల నుండి మా సమస్యల పరిష్కారం కొరకు సమ్మె నిర్వహిస్తుంటే మున్సిపల్ అధికారులు బయట నుండి ప్రైవేటు వ్యక్తులను పట్టణంలో దింపి వారితో పనులు చేపిస్తుంటే మేము అడ్డుకోవడం జరిగింది మున్సిపల్ అధికారులు లు ఇటువంటి చర్యలకు పాల్పోవడం మంచిది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ పారిశుద్ధ కాంట్రాక్ట్ కార్మికులు మద్దయ్య మస్తానయ్య శివ రాముడు ఓబులేసు తోపాటు నంద్యాల శానిటేషన్ కార్మికులందరూ పాల్గొనడం జరిగింది.



# బాల అకాడమీ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 8:
బాలఅకాడమీ విద్యా సంస్థల యందు జరిగిన సంక్రాంతి వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నూతన సంవత్సరం మొదటి పండుగను నూతనోత్సాహంతో జరుపుకున్న విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయుల బృందం. ఈ వేడుకలలోభాగంగా చిన్నారులు, విద్యార్థిని,విద్యార్థులు సంప్రదాయ దుస్తులను ధరించి సంక్రాంతి వైభవాన్ని సంస్కృతిని తెలియజేశారు.ఈ వేడుకలో సంక్రాంతి విశిష్టతను తెలియజేసిన నృత్యాలు, నాటక ప్రదర్శన మన సంస్కృతిని గుర్తు చేశాయి.ఈ వేడుకను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ.. సంక్రాంతి భారతీయుల సంప్రదాయాన్ని ఆచారాలను తెలియజేసే పండుగ సంవత్సర ప్రారంభంలో జరుపుకునే మొదటి పండుగ మూడు రోజుల పండుగ మొదటి రోజు భోగి ఈరోజు తెల్లవారకముందే భోగిమంటలు వేసి అందులో పనికిరానివి, పాత వస్తువులను వేసి తొలగించుకోవడమే కాకుండా మనలో ఉండే బద్ధకము,అశ్రద్ధను, మనసులో ఉండే చెడు తలంపులను ఆ భోగి మంటలలో వేసి ఈరోజు నుండి సంతోషంతో కూడిన జీవితాన్ని ప్రారంభిస్తారు. భోగభాగ్యాలను అందించే భోగి ఈ పండుగలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచేది. రంగవల్లులు అతివల నైపుణ్యాన్ని తెలియజేసేది. ఈ రంగవల్లులు అందులో ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలు వీటిని లక్ష్మీ సమానంగా భావించి వాటిని పసుపు, కుంకుమ,ముద్దబంతి రేగుపండ్లు, చిక్కుడుకాయలు, నవధాన్యాలు పోసి గొబ్బెమ్మల రూపంలో ఉన్న సంక్రాంతి లక్ష్మిని స్వాగతిస్తారు.భోగి రోజున బొమ్మల కొలువు, ముత్తైదువుల పేరంటం ఉంటాయి.భోగి రోజు పెద్దలు తమ ఇంట్లోని చిన్నారుల తలపై రేగిపళ్ళను భోగిపళ్ళుగా భావించి పోస్తారు.ఆ చిన్నారులు అష్టైశ్వర్యాలతో భోగభాగ్యాలతో విలసిల్లాలని వారిపై ఉండే చెడు దృష్టి తొలగిపోవాలని పోస్తారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడమే మకర సంక్రాంతి సూర్యుడు మకరంలో ప్రవహించినప్పుడు సూర్యుడు బుధుడు గురుడు చంద్రుడు శనితో పాటు ఐదు గ్రహాల కలయిక ఉంటుంది. సూర్యుడు ఉత్తరాయణం లోకి ప్రవేశిస్తాడు సంక్రాంతి రోజున అందమైన రంగవల్లులతో గొబ్బెమ్మలతో సంక్రాంతి లక్ష్మి స్వాగతిస్తూ ఇంటికి వచ్చిన కొత్త ధాన్యంతో పొంగలి చేసి దేవుడికి నైవేద్యం పెడతారు.ఇంటికి వచ్చిన కొత్త అల్లుళ్ళ,మరదల్లు,అక్కబావలు ఇలా బంధు మిత్రులందరు కలిసి ఆనందంగా జరుపుకునే పండుగ. మూడవ రోజు అయిన కనుమ రోజున పంటలను పండించి రైతుకు సహాయపడిన పశువులను పూజిస్తారు. ఈ పండుగలో హరిదాసులు, గంగిరెద్దులను ఆడించే వారు ప్రత్యేకంగా నిలుస్తుంది కోడిపందాలు కొత్త ఉత్సాహాన్ని నింపేలా పోటాపోటీగా జరుగుతాయి. దేవతలు, తల్లిదండ్రులు సాటి మనుషులు ,ప్రకృతి పట్ల కృతజ్ఞతా ప్రేమను ప్రకటించింది పండుగలో సంక్రాంతికి ఎంతో ప్రాధాన్యం ఉందని తెలియజేశారు.





# మాదిగలకు టిక్కెట్ల కేటాయింపులో అన్యాయం చేస్తే సహించేది లేదు

**.- అన్ని రాజకీయ పార్టీలపై దుమ్మెత్తి పోసిన పలువురు వక్తలు**
**- విజయవాడలోని గాంధీనగర్ ఫిల్మ్ ఛాంబర్ లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహణ**
**- జనాభా దామాషా ప్రకారం మాదిగలకు ఈ ఎన్నికల్లో సీట్ల కేటాయింపులో అన్యాయం చేస్తే సహించేది లేదు..**
**అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా రోడ్డెక్కి నిరసనలు తెలియజేస్తాం: రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయం**

ఆంధ్ర ప్రగతి విజయవాడ జనవరి 8:
విజయవాడలోని గాంధీ నగర్ ఫిలిం ఛాంబర్ లో సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. రాజకీయ ప్రాధాన్యతలో భాగంగా టికెట్ల కేటాయింపులో మాదిగలకు జరుగుతున్న అన్యాయంపై మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అధ్యక్షతన జరిగింది. జనాభా దామాషా ప్రకారం మాదిగలకు టికెట్ల కేటాయింపులో అన్యాయం జరగడంపై పలువురు వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీ వ్యాప్తంగా 29 ఎస్సీ నియోజకవర్గాలు ఉన్నాయి. అందులో 21 మాలలకు, 8 మాత్రమే మాదిగలకు టికెట్లు కేటాయించారు. జనాభా పరంగా మాలల కంటే మాదిగలు అత్యధికంగా ఉన్నప్పటికీ సీట్ల కేటాయింపులో అన్ని రాజకీయ పార్టీలు అన్యాయం చేశాయని పలువురు మేధావులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జనాభాపరంగా ఉన్నటువంటి మాదిగలకు అత్యధిక సీట్లు కేటాయించవలసిందిగా రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చ జరిగింది. కేంద్ర ప్రభుత్వం నియమించిన ఒకవైపు లోకూరు కమిషన్ ఎస్సీలలోని కొన్ని మాల మరియు అనుబంధ కులాలను షెడ్యూల్ క్యాస్ట్ లిస్ట్ నుంచి తొలగించాల్సిందిగా రికమండేషన్ చేసినప్పటికీ వారికి ఎక్కువ %మీూా%, ఎంపీ సీట్లు కేటాయింపు గత 70 సంవత్సరములుగా జరుగుతూనే ఉందని, ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన వివరాల మేరకు ఈ



అన్యాయం సుస్పష్టం అవుతుందని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకోవైపు మాదిగలను జస్టిస్ ఉషా మెహరా కమిషన్, రామచంద్ర రాజు కమిషన్ సామాజికపరంగా, ఆర్థికపరంగా అంటరానితన పరంగా వెనుకబాటుతనంతో ఉన్నారని, వారికి న్యాయం చేయమని కూడా రికమండేషన్ ఇవ్వడం జరిగిందని, కావునా అన్ని రాజకీయ పార్టీల వారు %ాజ% కులాల జనాభా దామాషా మేరకు లేదా ప్రాతిపదిక మేరకు మాదిగలకు ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు కేటాయించాలని రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేశారు. ఇది సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా రాజకీయ న్యాయం జరిగినట్టు అవుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు.
రాయలసీమలోని నాలుగు జిల్లాలలో మాలలు 846,878 మాదిగలు 12,89,133 ఉండగా రాయలసీమలోని 9 ఎమ్మెల్యే నియోజకవర్గాలలో 7 మాలలకు కేటాయించి రెండు మాత్రమే మాదిగల కేటాయించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అన్యాయాన్ని ఎట్టి పరిస్థితుల్లో మాదిగ సామాజిక వర్గం సహించదని సభాముఖంగా తెలియజేస్తున్నామని పలువురు నేతలు ఆందోళన




వ్యక్తం చేశారు. అలాగే ఏపీలో ఉన్నటువంటి నాలుగు ఎంపీ సీట్లలో సమానంగా కేటాయించవలసినదిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. రాజ్యసభ, ఎమ్మెల్సీ సీట్లు మా జనాభా ప్రాతిపదికగా ఇవ్వాలని, అలాగే ఆర్ కృష్ణయ్యకి బీసీ సామాజిక వర్గం తరపున ఇచ్చినందుకు మేము ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, అలాగే మాదిగలకు కూడా ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు మేధావులు, పలువురు రాజకీయ పార్టీలకు చెందిన నేతలు అభిప్రాయ పడ్డారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో - కన్వీనర్ మానికొండ శ్రీధర్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు, సీపీఐ మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, సామాజిక ఉద్యమకారుడు వైకే, ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు రవి శంకర్, భారత చైతన్య యువజన పార్టీ అధికార ప్రతినిధులు రాజ్ కుమార్, అత్తిలిరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు లాం దానియేలు, ఏటుకూరి విజయ్ కుమార్, రవి శంకర్, పేరపోగు వెంకటేశ్వర రావు
ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# స్పందన వినతులను సత్వరమే పరిష్కరించండి.

## -జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 08:
జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన వినతులపై తక్షణమే స్పందించి నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి బి. పుల్లయ్య సంబంధిత అధికారులను సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాల్లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు.
ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి బి. పుల్లయ్య మాట్లాడుతూ స్పందన విజ్ఞప్తులపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ఏ ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్ఎల్ఎ లోకి వెళ్లకుండా క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ఫిర్యాదులపై సంబంధిత అధికారులు పూర్తిస్థాయి దృష్టి సారించి నిర్ణీత కాల వ్యవధిలో గా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.
1) నంద్యాల జిల్లా సంజామల మండలం వసంతాపురం గ్రామ నివాసి అయిన ఏం.రమేష్ అళ్ళగడ్డ మండలం బాచేపల్లి గ్రామం నందు సర్వే నెంబర్ 237/1 లో నాకు (6.14),నా భార్య చిన్న సుబ్బమ్మ కు (6.36) సెంట్ల పొలం కలదన8.....రీ సర్వే అనంతరం మా ఇద్దరికి సంబధించిన పొలం వెబ్ లాండ్ లో తక్కువగా చూపించడం జరిగింద ఈ...కరెక్షన్ కు చలనా తీయాలని గ్రామం సచివాలయం కు వెళ్లగా మా పొలం యొక్క వివరములు లేవని తెలిపి యున్నందున.... మా సమస్యను పరిష్కరించ వలసిందిగా కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారి వారికి దరఖాస్తును సమర్పించుకున్నారు.
2) కొలిమిగుండ్ల మండలం నందిపాడు గ్రామానికి చెందిన ఏం.కర్ణమయ్యకు మండలం లో సర్వే నెంబర్ 90/%ూా% లో 0.36 సెంట్ల భూమి మరియు సర్వే నెంబర్ లో 0.64 సెంట్ల భూమి కలదనీ.... నాకు తెలియకుండానే నా యొక్క భూమిని ఆన్లైన్ లో శింగా రెడ్డి అనే వ్యక్తిని ఎక్కించారని.... నా భూమిని నా పేరు మీద మార్చగలరని కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారి వారికి దరఖాస్తును సమర్పించుకున్నారు.
3) నంద్యాల జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గంగాధర శెట్టి రాష్ట్రంలో దాదాపు 20 లక్షల మంది వికలాంగులు వున్నారని, వారు దుర్భర జీవితమును అనుభవిస్తున్నారని, ప్రస్తుతం వస్తున్న వికలాంగుల పెన్షన్ ను మూడు వేల నుండి ఆరు వేలకు పెంచాలని మరియు జిల్లాలోని అర్హులు అయిన దివ్యాంగులకు మూడు చక్రాల మోటారు వాహనాలను ఏటువంటి షరతులు లేకుండా మంజూరు చేయాలని , ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన 5 శాతం రిజర్వేషన్ ను విద్య , వైద్య రంగాల్లో పట్టిష్టంగా అమలు చేయాలని కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారి వారికి దరఖాస్తును సమర్పించుకున్నారు.
ఇంకా ఈ కార్యక్రమంలో 265 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా రెవిన్యూ అధికారికి అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు





# టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా గోగిశెట్టి నరసింహారావు ఎన్నిక.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 8:
నంద్యాల పట్టణంలోని గొగి శెట్టి నరసింహారావు ఇంటి ముందట టిడిపి కార్యకర్తలు నాయకులు బాణాసంచాలు పేలుస్తూ కేకులు కట్ చేశారు.గోగిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు కి నారా లోకేష్ కి కృతజ్ఞతలు చంద్రబాబు నాయుడు కుటుంబానికి సైనికుడిగా పనిచేస్తానని పార్టీ విజయకేతానికి కృషి చేస్తానన్నారు. నాకు ఇంతటి బాధ్యతను అప్పగించడానికి కృషిచేసిన ప్రతి ఒక్క టిడిపి నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలునాకు ఇచ్చిన బాధ్యతను నా శక్తి సామర్థుల మేరకు పనిచేస్తూ వచ్చే ఎన్నికల్లో నంద్యాల జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాలు టిడిపి పార్టీ కైవసం చేసుకునే విధంగా కృషి చేస్తానని రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ను చూసేంతవరకు నా శక్తి మేర పని చేస్తానన్నారు.

# జై ఆంధ్ర జై భారత్ పల్నాడు జిల్లా మహిళా లీగల్ అడ్వైజర్ గా న్యాయవాది సాయి దుర్గ

**-జాతీయ ప్రచార కార్యదర్శి బి నాగసాయి ప్రసాద్**

సత్తెనపల్లి
జై ఆంధ్ర జై భారత్ సమాచార హక్కు సంఘం పల్నాడు జిల్లా సత్తెనపల్లి జిల్లా మహిళా లీగల్ అడ్వైజర్ గా ప్రముఖ న్యాయవాది సిహెచ్ సాయి దుర్గ ని అసోసియేషన్ లోకి తీసుకోవడం జరిగిందని జాతీయ ప్రచార కార్యదర్శి బి నాగసాయి ప్రసాద్ తెలిపారు. జాతీయ కమిటీ సభ్యులు కె.వి సాయి రమేష్ మాట్లాడుతూ జాతీయ స్థాయి సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు బీహెచ్ సుమిత్రానందన్ చేతుల మీద నియామక పత్రం తీసుకోవడం జరిగిందన్నారు .మరలా జిల్లాలో సమావేశం ఏర్పాటు చేసి ఈ ఆర్ టి ఐ 2005 చట్టంపై సభ్యులకు అవగాహన కల్పిస్తామన్నారు .నూతనంగా పదవి తీసుకున్న సాయి దుర్గ ని కమిటీ సభ్యులు అభినందించారు.

# జైనాబి మృతదేహానికి నివాళులు అర్పించిన కంటికి

క్రోసూరు
దొడ్లేరు గ్రామానికి చెందిన గుత్తికొండ భాష మాతృమూర్తి గుత్తికొండ జైనబి. అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి పార్థివదేహానికి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులకు, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంచేటి సాయిబాబు. మండల పార్టీ అధ్యక్షులు బాషా. గాదే సూర్యనారాయణ. పయ్యావుల శివన్నారాయణ.మన్నెం శ్రీనివాసరావు. యమ్, ప్రసాద్. మండల మైనార్టీ నాయకులు మొగల్ జాను. చందు. సత్తుబుడే. దాచేపల్లి సైదా. జానీ భాష, మరియు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవా రత్న పురస్కారాన్ని అందుకున్న దేవరశెట్టి రవి కుమార్

నరసరావుపేట
నరసరావుపేట లో వాసవి సేవా సమితి సిల్వర్ జూబ్లీ మహెూత్సవాల సందర్భంగా సిల్వర్ జూబ్లీ కమిటీ వారు సమాజంలో విశిష్ట సేవలందించిన సత్తెనపల్లి వాసవి సేవా సమితి అధ్యక్షుడు దేవరశెట్టి రవి కుమార్ కు సేవా రత్న పురస్కారాన్ని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా,వ్యవస్థాపకులు చీతిరాల గురుపెద్దన్న, సిల్వర్ జూబ్లీ కమిటీ అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి గోవర్ధన్ అందచేశారు

# యస్ టి యు వజ్రోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

సత్తెనపల్లి
ఈ నెల 12,13 తేదీలలో కర్నూలు ఎక్జిబిషన్ గ్రౌండ్ లో జరగనున్న ఎస్ టి యు వజ్రోత్సవాల వేడుకలకు సత్తెనపల్లి మండలం నుండి ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసినదిగా సత్తెనపల్లి మండల అధ్యక్షులు ఎస్.ఎం. రహమాన్ మరియు ప్రధాన కార్యదర్శి ఎం.అప్పారావు కోరారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫణిద%శీ% లో మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భ్రుగుబండ లో మరియు మండలం లోని వివిధ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో వజ్రోత్సవ వేడుకల పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రహమాన్ మాట్లాడుతూ ఎస్. టి.యు సంఘం స్వాతంత్ర్యానికి పూర్వమే స్థాపించిన సంఘమని కొనియాడారు.ఇప్పుడు 75 వసంతాలు పూర్తి చేసుకొని ఉపాధ్యాయ లోకానికి ఎనలేని సేవలందిస్తూ ముందుకు వెళుతున్న గొప్ప సంఘమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్. టి. యు రాష్ట్ర బాధ్యులు ఎస్.ఎం.సుభాని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫణిద%శీ% ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,బృగుబండ ప్రధానోపాధ్యాయులు సుధాకర్,సభ్యులు సాల్మన్ రాజు,మూర్తి, టి.రాజు, సుభానీ,సురేష్ ,నాగవేణు, సుబ్బు,తదితర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

